హైదరాబాద్ వార్త

నిబంధనలకు తూట్లు

నగరంలో ఫైర్ ఎన్‌ఓసి లేని పలు ప్రైవేట్ ఆసుపత్రులు

రాజకీయ పరపతితో అనుమతులు పొందిన యాజమాన్యాలు

సాధారణ తనిఖీల్లో నోటీసులతో సరిపెడుతన్న అధికారులు

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావిడి

హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త: ధనార్జనే ధ్యేయంగా ఆసుపత్రులు యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. అవినీతికి మరిగిన వివిధ శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా లేకపోయినా బహుళ అంతస్తుల కార్పొరేట్ ఆసుపత్రుల, క్లినిక్‌లకు అనుమతులిచ్చేస్తున్నారు. ఇక ఆయా శాఖల అనుమతులు లేకపోయినా చేతులు తడపడంతో చూసీ చూడనట్లుగా ఉత్తుత్తి నోటీసులతో సరిపెడుతున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఏవైనా విషాద ఘటలు జరిగినప్పుడు మాత్రం హడావిడి చేస్తున్న పరిస్థితులు సర్వసాధారణంగా మారాయి. హైదరాబాద్‌లోని 90శాతం హాస్పిటళ్లు ఫైర్‌సేఫ్టీ నిబంధనలు సక్రమంగా పాటించడం లేదు. ఈవిషయంపై గతంలో జీహెచ్‌ఎంసి కొరడా ఝుళిపించినప్పటికీ ఫలితం లేకపోయింది. జీహెచ్‌ఎంసి రికార్డుల ప్రకారం 1700 హాస్పిటళ్లు 90శాతం హాస్పిటళ్లు ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలకు సరిపడా ఉండకపోడం గమనార్హం. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) హాస్పిటళ్లకు నోటీసులు జారీ చేసింది. ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించకపోతే..కఠిన చర్యలు తీసుకుంటామని.. క్రిమినల్ కేసులు సైతం నమోదు చేసి భవనాలను సీల్ చేస్తామని హెచ్చరించింది. దీంతో 1013 హాస్పిటళ్లు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించామని గతేడాది సెల్ ఫ్‌డిక్లరేషన్ ఫామ్‌లను జీహెచ్‌ఎంసికి సబ్‌మిట్ చేశాయి. హాస్పిటళ్లు అందజేసిన వివరాలను పరిశీలించి అంతా సక్రమంగా ఉంటే నోఅబ్జక్షన్ సర్టిఫికేట్ జారీ చేయాలని, నిబంధనలు పాటించని హాస్పిటల్ భవనాలను సీల్ చేయాలని భావించారు. కానీ అది మధ్యలోనే ఆగిపోయింది.

ఇవి తప్పనిసరి.. ఆసుపత్రులు వాణిజ్యసముదాయాల చుట్టూ 4మీటర్ల ఖాళీ స్థలం వదలాలి. భవనాలు ముందు అద్దాలతో మూసివేయకుండా గాలి,వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. ప్రతి భవనంలో పదివేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులు లేదా సంపులు ఉండాలి. నీటిని తోడటానికి మోటర్లు అమర్చాలి. నియంత్రిక ఉంటే చుట్టూ కంచే ఏర్పాటు చేయాలి. 45లీటర్ల ఫోమ్‌ట్రాలీ కంకరతో సోప్‌పిట్ ఏర్పాటు చేసుకోవాలి. అత్యవసర వేళల్లో ఉపయోగించుక ఓవడానికి రెండో మెట్ల దారి ఉండాలి. అధికంగా విద్యుత్ వచ్చినప్పుడు సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్ల ఏర్పాటు చేసుకోవాలి. ఆసుపత్రులు,షాపింగ్ కాంప్లెక్స్‌లు హోటళ్లలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక సిబ్బంది ఆరు నెలలకోసారి మాక్‌డ్రిల్ చేసి చూపించాలి.

ఆసుపత్రులు, మాల్స్‌కు నోటీసులు

అగ్నిమాక నిబంధనలు పాటించని పలు ఆసుపత్రులు, మాల్స్‌కు జిహెచ్‌ఎంసి ఈవీడీఏం నోటిసులు అందించిది. శని వారం ఆసుపత్రులు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, గోదాములు, సిలిండర్ స్టోర్స్, ఫార్మా, ప్లాస్టిక్, రబ్బర్ దుకాణాలకు నోటీసులు అందించారు. నగరంలోని మొత్తం 23 దుకాణాలు మాల్స్‌కు నోటీసులు జారీ చేశారు. అమీర్‌పేట్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్, సికింద్రాబాద్ సాపర్స్‌స్టాప్, మినర్వా కాంప్లెక్స్ యాజమాన్యానికి నోటీసులు అందించారు. చంద్రాయనగుట్ట రిలయన్స్ స్మార్ట్, కవాడిగూడలోని ఎన్టీపిసి బిల్డింగ్, ఈసిఎల్‌లోని తులసీ ఆసుపత్రికి నోటీసులు జారీ చేశారు. సెల్లార్‌లో ఎమర్జెన్సీ దారులు తెరిచి ఉంచాలని నోటీసులు అందించారు. మూడురోజుల్లో అన్ని సరిచేసుకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై ఒయులో రెండో రోజు కొనసాగిన నిరసనలు

విద్యార్థి సంఘాల నేతలు, ఏబీవీపి విద్యార్థుల భారీ ర్యాలీ పలువురు అరెస్టు

ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన వ్యక్త చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

తార్నాక, మార్చి 25 ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు శనివారం కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలు చేపట్టారు. దీంతో మరో సారి ఒ.యూలో టెన్షన్ వాతావరణం నెలకొంది. వివిద విద్యార్థి సంఘాల నేతలు వేర్వేరుగా నిరసనలు వ్యక్తం చేశారు. ఏబీవీపీ విద్యార్థులు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీకి నిరసనగా ఒ.యూలో భారి ర్యాలి నిర్వహించి ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఎన్‌సీసీ గేట్ వరకు ర్యాలీ నిర్వహించి బయటకు వెళ్లుతుండగా గేట్లు మూసి వేసి వారిని వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. మరో వైపుల ఒ.యూలో విద్యార్థులకు మద్దతుగా నిలిచిన పలువురి కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తుగా హాస్టల్స్‌లల్లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై విద్యార్థులు జ్యూడిషియల్ విచారణకు పట్టుబట్టారు. టీఎస్‌జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బట్టు శ్రీహరి, నవీన్ యాదవ్, జేఏసీ నాయకులు మిడతనపల్లి విజయ్, బండి నరేష్, నిరు ద్యోగ జేఏసీ చైర్మన్ భీంరావు నాయక్‌తో పాటు పలువురిని పోలీసులు అరెస్టు చేశారు.

తెలంగాణా ఆంధ్రా సబ్ ఏరియా కమాండెంట్‌గా మేజర్ జనరల్ రాకేష్ మనోచా

రాకేష్ మనోచాకు బాటన్‌ను అందిస్తున్న బ్రిగేడియర్ సోమశంకర్

అల్వాల్, మార్చి 25 ప్రభాతవార్త: తెలంగాణా ఆంధ్రా(టాసా) కమాండెంట్‌గా మేజర్ జనరల్ రాకేష్ మనోచా బాధ్యతలు చేపట్టారు. కమాండెంట్‌గా విధులు నిర్వహించిన బ్రిగేడియర్ సోమశంకర్ ఆయనకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. 1989లో గ్రనేడియర్ రెజిమెంట్‌లో కమీషన్ పొందిన మనోచా తన సర్వీసులో అత్యున్నతమైన సేవలను సైనిక దళాలకు అందించారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటాలులో ఆయనకు ప్రత్యేక అనుభవం ఉంది. జమ్మూ కాశ్మీర్‌తో పాటుగా రాజస్తాన్ తదితర ప్రాంతాలులో కమాండింగ్ ఆఫీసర్‌గా సేవలు అందించారు. ఈశాన్య రాష్ట్రాలులో ఇండిపెండెంట్ ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసిన ఘనత ఆయన సొంతం. రక్షణ దళాలులో సేవలకు గాను అత్యున్నతమైన సేనా మెడల్ విశిష్ట సేవా మెడల్‌ను ఆయన పొందారు.

డయానాకు జోసెఫ్‌కు నివాళ్లర్పించిన మంత్రి

టిఆర్ఎస్ నేత టోనీ భార్య డయానాను భౌతికాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, మార్చి 24 ప్రభాతవార్త: మోండా డివిజన్ గ్యాస్ మండికి చెందిన టిఆర్ఎస్ నేత టోనీ భార్య డయానా జోసెఫ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక, పాడిపరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డయానా బౌతికాయంపై పుష్పగుచ్చం అందజేసి నివాళులర్పించారు. అనంతరం టోనీని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమానికి మోండా డివిజన్ టిఆర్ఎస్‌అధ్యక్షుడు ఆకుల హరికిష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మనిర్భర్‌కు ప్రాధాన్యత

అల్వాల్, మార్చి 25 ప్రభాతవార్త: భారతీయ నావికా దళం అధిపతి అడ్మిరల్ హరికుమార్ నగర పర్యటనలో బాగంగా నేవల్ విభాగాలను సందర్శిస్తున్నారు. రెండు రోజులు పాటు ఆయన నగరంలో ఉంటారు. శనివారం బొల్లారంలోని నేవి హౌజ్‌లో ఉన్నతాధికారులు మాజీలుతో సమావేశం అయ్యారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో బాగంగా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి మాజీ ఉన్నతాధికా రులు సలహాలు సూచ నలు స్వీకరించారు.

సుమధురం నవరస గాయనీమణి అనురాధ పాడ్వాల్

తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

అనురాధ పాడ్వాల్‌ను ఇండియన్‌ఫైడ్ అవార్డుతో సత్కరిస్తున్న శ్రీనివాసరెడ్డి, సుఖేందర్‌రెడ్డి, బండారుసుబ్బారావు, ఆమని

రవీంద్రభారతి, మార్చి 25 ప్రభాతవార్త : వివిధ భాషల్లో తన సుమధురమైన గాత్రంతో సుస్వరాలను ఒలికిస్తూ, వీనులవిందు చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు గాంచిన నరసర గాయనీమణి పద్మశ్రీ అనురాధ పాడ్వాల్ అన్న తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, ఈరోజు ఆమె 45 నిముషాలపాటు ఆలపించి భక్తి, దేశభక్తి, అద్భుత సాహిత్యంతో కూడి ఆణిముత్యాల్లాంటి పాటలు వింటుంటే అసలు సమయమే తెలియలేదని, అంతటి మహోన్నత గాయని పాటలు పాడుతుండగా చూడగలిగిన అదృష్టం కలిగినందుకు ఆనందిస్తున్నానని అన్నారు. అనురాధ పాడ్వాల్ కేవలం పాటలకే పరిమితం కాకుండా సామాజిక సేవకు నడుంబిగించి దేశవ్యాప్తంగా బధిరులకు ఉచితంగా శబ్దగ్రాహిణులు (హియరింగ్ ఎయిడ్స్) అందించడం హర్షదాయకమన్నారు. తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రవణానంతర స్వరంతో ఎన్నో పాటలను ఆలపిస్తున్న అనురాధ పాడ్వాల్ ఉద్వేగభరిత గీతాలతో దేశభక్తిని, భక్తిగీతాలతో దైవాన్ని మనచెంతకు తీసుకువస్తున్నారని, విశ్వవిఖ్యాతిగాంచిన ఆమె గానసుగంధ పరిమళాలను స్వయంగా విచ్చేసి ఆస్వాదించి అభినందించడమే ఆమెకు, గాత్రానికి మనమిచ్చే నిజమైన ప్రోత్సాహం బహుమానమన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, తిరుమల బ్యాంక్, కృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సీఈఓ బండారు సుబ్బారావు సభాధ్యక్షతన, తిరుమల బ్యాంక్ చంద్రశేఖర్ సభను ప్రారంభించగా ఈ ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పోచారం శ్రీనివాసరెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డిలు విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్తా, టి.జితేందర్, దైవజ్ఞశర్మ, కొత్త కృష్ణవేణి, శ్రీనివాస్, డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, టి.పట్టాభి, ఆమని తదితరులతో కలిసి ప్రముఖ నేపథ్య గాయని పద్మశ్రీ అనురాధ పాడ్వాల్‌ను ఘనంగా సత్కరించారు.

డ్రైనేజి సమస్యను పరిష్కరించిన కార్పోరేటర్

సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని బగ్గీఖానాలో మజీద్ వద్ద పొంగి పోర్లుతున్న డ్రైనేజీ సమస్యను గమనించిన డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్ వెంటనే అధికారులను, సిబ్బంది పిలిపించి సమస్యను శనివారం పరిష్కారిం చారు. పవిత్రమైన రంజాన్ పండవ మాసంలో ఆ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ముస్లింలకు ఏలాంటి ఇబ్బంది కలుగరాదనే ఉద్దేశ్యంతోనే ఆమె వెంటనే అధికారులను, సిబ్బందిని పిలిపించి సమస్యను పరిష్కారించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలవారికి ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

మాల మహానాడు రాష్ట్ర సదస్సు

మాలమహానాడు రాష్ట్ర సదస్సులో పాల్గొన్న మాజీఎంపి వివేక్‌వెంకటస్వామి

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీ వర్గాలవారికి ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని మాలమహానాడు రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసింది. శనివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హాసేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ ఏక్‌తా మంఛ్ అధ్యక్షుడు భవన్‌లాల్ పాశ్వాన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. ప్రస్తుతమున్న సమయంలో రిజర్వేషన్‌ల సాధనకు మాలమహానాడు నిర్వహించే ప్రజాస్వామిక పోరాటాలకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మద్దతు తెలపాలని కోరింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేయరాదని, ఖాయిళాపడిన ప్రభుత్వరంగ సంస్థలను వెంటనే పున:రుద్ధరించాలని, తెలంగాణ ఏజెన్సీ జిల్లాలల్లో నివసిస్తున్న ఎస్సీ, బీసీ, ఇబీసీ, మైనారిటీవర్గాల వారికి రాజ్యాంగపరమైన రిజర్వేషన్‌లు కల్పించాలని, రాజ్యసభ సభ్యులు, శాసనమండలి సభ్యుల ఎన్నికలలో ఎస్సీ,ఎస్టీ వర్గాలవారికి రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రభుత్వ కాంట్రాక్ట్ టెండర్ విధానంలో ఎస్సీ,ఎస్టీ వారికి రిజర్వేషన్‌లు కల్పించాలని, దళితబంధు పధకం జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు సమన్యాయం చేయాలని, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కొనసాగించాలని, గతకొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమిని సేధనయం చేసుకుంటున్న ఈ వర్గాలకే పట్టాలివ్వాలని, ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పదోన్నతులలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాల అనుబంధ కులాలకు కార్పొరేషన్, మాదిగ, మాదిగ అనుబంధ కులాలకు కార్పొంరేషన్‌ను ఏర్పాటు చేయాలని, లోయర్‌ట్యాంక్‌బండ్ కింద ఉన్న అంబేద్కర్ భవనాన్ని ఆధునిక వసతులతో పున:నిర్మాణం చేయాలన్నారు.

న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మాకు న్యాయం చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న చెత్త ఆటో కార్మికులు

నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త : దశాబ్ద కాలం నుంచి ఇంటింటికి తిరిగి చెత్తను ఎత్తుతున్న మాకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు చెత్త ఆటోల కార్మికులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి మేము బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి, పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములయ్యామన్నారు. నెలాంతా చెత్త ఎత్తి కేవలం రూ.20.మాత్రమే తీసుకొని పని చేశామని, ఇప్పుడు జనాభా పెరిగిందన్న నెపంతో కొత్త వారికి ఆటోలను ఇస్తూ, మా పొట్ట కొట్టకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరినట్లు వివరించారు. ఇటీవల బండ్లగూడ కార్పోరేషన్ నుంచి 20.కొత్త చెత్త ఆటోలను కొని, పాత వారికి కాకుండా కొత్త వారికి అలాట్ చేసిందని, దీంతో మాకు అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నామని తెలిపారు. మా సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బండ్లగూడ కమీషనర్‌కు ఫోన్‌చేసి పాత వారికే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారని కార్మికులు తెలిపారు. ప్రజల సమస్యలపై ఇంత వేగంగా స్పందించే నాయకుడు అవ్వడం వల్లనే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ గెలిచారని, నాలుగో సారి గెలిచేందుకు మావంతు ఇంటింటి ప్రచారం చేస్తామని చెత్త ఆటో కార్మికులు స్పష్టం చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కిష్టప్ప, రాజు, రంగనాయకులు, ఉచ్చరప్ప, బసవరాజు, వెంకటేష్, సుధాకర్, మనోహర్, రాజు, మహానంది, శంకర్ తదితరులు ఉన్నారు.

ఛత్తీస్‌గడ్ తరహాలో జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలి

జర్నలిస్టు ఫోరం ఫర్ తెలంగాణ డిమాండ్

నిర్భంధం జీవితంలో భాగస్వామ్యం అయ్యింది: కోదండరాం

సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం, ఆమ్ ఆదీ పార్టీ నాయకురాలు ఇందిరాశోభన్ తదితరులు

హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త: గతంలో ఉన్న జర్నలిస్టుల అటాచ్ కమిటీని పునరుద్ధరించి జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీని ఏర్పాటు చేయాలని అలాగే ఛత్తీస్‌ఘడ్ తరహాలో జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని జర్నలిస్టు ఫోరం ఫర్ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "భావ ప్రకటన స్వేచ్ఛ కోసం జర్నలిస్టుల హక్కుల హననం "అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. దీనికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డి.కె అరుణ, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంఎల్‌ఏ వన్నాల శ్రీరాములు, ఇందిరా శోభన్, కాంగ్రెస్ నాయకులు బెల్లయ్యనాయక్, జర్నలిస్టులు పాశం యాదగిరి, కప్పర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భగా టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం నిర్భందం అనేది జీవితంలో భాగస్వామ్యం అయిపోయిందని.. భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యానికి మూలధారం అన్నారు. సీనియర్ జర్నలిస్టు సతీష్‌కుమాల్ మాట్లాడుతూ తనను అకారణంగా నిర్భందించి అరెస్ట్ చేసిన విధానాన్ని ముందుగా వివరించారు. జర్నలిస్టుల రక్షణ కోసం అటాచ్ కమిటీని పునరుద్ధరిం చాల న్నారు. రాజ్యాంగ సంస్థలు రాజ్యాంగ బద్ధంగా పని చేయాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని బెల్లయ్య నాయక్ అన్నారు. డికె అరుణ మాట్లాడుతూ కెసిఆర్ తాను ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చకుండా సమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిస్టులను నిర్భందిస్తూ భావప్రకటనను అణిచివేస్తు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై బెదిరింపులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను కాలరాస్తుందన్నారు.

పొగాకు వ్యసనంతో చిద్రమవుతున్న కుటుంబాలు

బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్‌రావు

గచ్చిబౌలి, మార్చి 25 ప్రభాతవార్త : పొగాకు వ్యసనంతో ఎన్నో కుటుంబాలు చిద్రమవుతున్నాయని, మనదేశంలో ప్రతి సంవత్సరం 13.5లక్షల మరణాలు పొగాకు వాడకంతో సంభవిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శనివారం గచ్చిబౌలిలో ఆర్ట్ ఆఫ్ లీవింగ్, శ్రీమాతా ఆరోగ్యదాయం సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు వాడకం-అనారోగ్య సమస్యలు, సమాజంపై దుష్ప్రభావం అనే అంశంపై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాలలో విషాదం నింపుతూ మానవ ప్రాణనష్టానికి దారితీస్తున్న పొగాకు వ్యసనం నుంచి మానవాళికి సుదర్శణక్రియ, ఆయుర్వేద చికిత్సలతో విముక్తి సాధ్యమవుతుందన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్థాపకులు పండిట్ రవిశంకర్ సుదర్శణ క్రియ ద్వారా పొగాకు వాడకం, దాని భారి నుంచి బయటపడేందుకు అద్భుత మార్గాన్ని మనముందు ఉంచారన్నారు. ప్రతియేటా 10కోట్ల మంది పొగాకు వ్యసనం బారిన పడి మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పొగాకు వాడకంతో క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులు, పక్షవాతం వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయన్నారు. పొగాకు వాడకంతో ఎంతోమంది ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మనదేశంలో అల్కాహాల్ తరువాత అత్యధికంగా వ్యసనానికి గురిచేస్తుంది పొగాకు అని తెలిపారు. పొగాకు వాడేవారు చాలామంది ఈ వ్యసనాన్ని మానేయాలని ప్రయత్నించి విఫలమవుతుంటారని, సరైన అవగాహన లేకపోవడంతోనే వారు విఫలమవుతున్నారన్నారు. సుదర్శణ క్రియ ద్వారా పొగాకు వ్యసనాన్ని నియంత్రించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వెల్‌నెస్ ప్రోగ్రాం డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ విక్రమ్, సమన్వయకర్త రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో మాదిగల సంగ్రామ పాదయాత్ర

మెహిదీపట్నం, మార్చి 25, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలో నగరంలో చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్ర శనివారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కార్వాన్ నియోజకవర్గ నాయకులు మిర్యాల నవీన్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపడితే వంద రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని గతంలో హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా రిజర్వేషన్ల బిల్లును ఎందుకు ప్రవేశ పెట్టడం లేదని ప్రశ్నించారు. దళితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హితవుపలికారు. వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల 31న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, ఏప్రిల్ 03న తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం ముందు మహాధర్నా, ఏప్రిల్ 4న అన్ని జాతీయ రహదారుల దిగ్బంధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో నాయకులు రేణుకదేవి, శారద, నాగేందర్, సుధీర్, అరవింద్, మోక్షిత, విశాల్, నితిన్, అరుణ్, అశోక్, రాందాస్, రామ్‌కుమార్, రామకృష్ణ, నర్సింగ్‌రావు, శ్యామ్, మహేష్, నరసింహా రావులు ఉన్నారు.

ప్రతిపక్షాల దుష్ప్రచారాలు తిప్పికొట్టాలి

బిఆర్ఎస్ ఆత్మీయ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే

సమావేశంలో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, మార్చి 25 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఆత్మీయ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రైతుబంధుసమితి రాష్ట్ర అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు, కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, సంక్షేమ పథకాల అమలు చేయడంలోనూ ప్రథమ స్థానంలో ఉందన్నారు. స్వరాష్ట్ర సాధించిన నాటి నుండి అన్ని రంగాల్లో పురోగతి సాధించి అతి తక్కువ కాలంలో ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందని పేర్కొన

నిజాంపేట్‌ను మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతా

పాదయాత్రలో స్థానికులతో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

నిజాంపేట్, మార్చి 25 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రగతి యాత్రలో భాగంగా బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్, హిల్‌కౌంటీలలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీనగర్ పత్తికుంటలో రూ.35లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు,చైన్ లింక్ మెష్,రూ.17లక్షలతో పూర్తి చేసిన భూగర్భ డ్రైనేజీని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. అనంతరం రూ.1.08కోట్లతో నిర్మిస్తున్న 10లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి రిజర్వాయర్ పనులు, రూ.13లక్షలతో నిర్మిస్తున్న బస్తీ దవాఖాన నిర్మాణ పనులు, రూ.10లక్షలతో టెండర్ ప్రక్రియలో ఉన్న వైకుంఠధామం పనులు,రూ.20లక్షలతో ముస్లిం గ్రేవ్‌యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణా పనులను ఎమ్మెల్యే పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు సుజాత,బాలాజీ నాయక్, డీఈఈ సుదర్శన్‌రావు, వాటర్ వర్క్స్ డీజీఎం మహేష్, ఎన్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెలుగుజాతికి ప్రపంచఖ్యాతి టీడీపీతోనే..

వల్లూరపు శ్రీనివాస్ కుమార్

సమావేశంలో పాల్గొన్న టీడీపీ నేతలు

సికింద్రాబాద్, మార్చి 25 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని 5 డివిజన్‌లలో ఘనంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యాకర్తలు ఏర్పాట్లు జరపాలని ఆ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వల్లూరపు శ్రీనివాస్ కుమార్ తెలిపారు. నియోజకవర్గం ముఖ్య నాయకులతో బౌద్ధనగర్‌లో సమావేశం జరిపారు. ఈ కార్యాక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంతో ఇంటింటికి నాయకులు, కార్యాకర్తలు తయారయ్యారని తెలిపారు. నాయకులంటే ప్రజల మధ్య ఉండేవారే తప్ప ఏసీ గదుల్లో ఉండేవారు కాదని రుజువు చేసిన పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. అధికారులు కూడా ప్రజల వద్దకు వచ్చిమరీ సేవలు చేస్తే స్థాయికి రావడానికి టీడీపీ కారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీన్‌కుమార్, గండికోట విజయ్‌కుమార్, విజయ్‌కుమార్, జీవి కృష్ణరావు, వినోద్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, చందర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మంద వెంకటస్వామి, శశిరేఖ, చిరంజీవి రాజు, చంద్రమోహన్, మంద మురళి, రాజు, విక్రమ్, మధు, పేపర్‌శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ధర్నాలో పాల్గొన్న యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త: తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు శనివారం ఇంద్రపార్క్ వద్ద నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాలో గజ్జల యోగానంద్ పాల్గొన్నారు. మియాపూర్ బిజెపి కార్యాలయం నుండి శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో, యువకులతో పెద్ద ఎత్తున వామనాలలో భారీ ర్యాలీగా యోగానంద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని ఎన్నికల అప్పుడు వారికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. దీనిపై ప్రశ్నించిన యువకులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణిభూషణ్, బుచ్చిరెడ్డి, కాంచనకృష్ణ, అనిల్‌గౌడ్, శ్రీనివాస్, రాజుశెట్టికురుమ, రామిరెడ్డి, విజయలక్ష్మీ, విజేందర్, శోభదుబే, రమేష్ సోమిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

కౌన్సిల్ సమావేశంలో
చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ, కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, మార్చి 25 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ 16వ సర్వ సభ్యసమావేశం శనివారం చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణిక్రిష్ణ అధ్యక్షతన మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగింది. ఈసమావేశంలో ఆయా వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. అన్ని వార్డులలో భూగర్భడ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ, 342లక్షలు, సిసిరోడ్ల నిర్మాణానికి రూ,482లక్షలు, 3వ వార్డులో ఓపెన్ నాలాకోసం రూ,20లక్షలు, ముదిరాజ్‌భవన్ నిర్మాణానికి రూ,10లక్షలు, 12వ వార్డులో అంగన్‌వాడి సెంటర్ కోసం రూ,20లక్షలు, భౌరంపేటలో ముదిరాజ్‌భవన్ నిర్మాణానికి రూ,25లక్షలు, మహేశ్వరంలో ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి రూ,12లక్షలు, 4వ వార్డులో విశ్వకర్మభవన్ నిర్మాణానికి రూ,10లక్షలు, వాటర్‌సంపుకు రూ,15లక్షలు, డివైడర్ ఏర్పాటుకు రూ,5ల క్షలు, 19వ వార్డు సింహపురి కాలనీలో బిటిరోడ్డు నిర్మాణానికి రూ,25లక్షలు, 20వ వార్డులో ఫంక్షన్‌హాల్ కోసం రూ,15లక్షలు, 8వ వార్డులో బిసి కమ్యూనిటిహాల్ కోసం రూ,5లక్షలు, 1వ వార్డులో హెచ్‌డిపిఈ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ,3లక్షలు మొత్తంగా రూ,9కోట్ల90లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆయావార్డులలో నెలకొ న్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణరావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఏఈ ప్రవీణ్‌కుమార్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జీవో 112 ను వెంటనే రద్దు చేయాలి

సీనియారిటీ ప్రకారమే డిఈఈలుగా ప్రమోషన్ ఇవ్వాలి

అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్

జలసౌధ ముందు నిరసన తెలుపుతున్న ఇంజనీర్లు

హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త: ఇంజనీరింగ్‌లో డిగ్రీ పట్టా పుచ్చుకుని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ అయ్యి 14ఏళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా వారి స్థానంలో కారుణ్య నియామకాలు పొంది రెండుమూడు దఫాలుగా వివిధ ప్రమోషన్లు పొంది ఇప్పుడు ఏఈలుగా ఉన్నటువంటి వారిని డిఈఈలుగాప్రమోషన్లు ఇచ్చేలా తెచ్చిన జీవో 112ను వెంటనే రద్దు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం ఎర్రమంజిల్ జలసౌధ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దఎత్తున హాజరై నల్లబాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎల్.నాగరాజు, ట్రెజరర్ వై.సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఏఈఈల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ఉన్న జీవో 112 వెంటనే రద్ద చేయాలన్నారు. అలాగే 14ఏళ్లు సర్వీస్ పూర్తి చేసుకుని సీనియార్టీ ప్రకారం అర్హులుగా ఉన్న 2008 బ్యాచ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకి డిపిసి కండక్ట్ చేసి డిఈఈలుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఇంజనీర్లకు రావల్సిన ఏహెచ్‌ఆర్‌ఏ, ఏజెన్సీ ఏరియా అలవెన్స్‌ని అకారణంగా నిలిపివేశారని సంబంధిత శాఖాధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. గత కొన్నేళ్లుగా ఇంజనీర్లకు చెల్లించాల్సిన టి.ఏ బిల్లునుసైతం చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించిన ఇంజనీర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని లేకుంటే భారీ నిరసన కార్యక్రమం చేపడాతమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ స్రవంతి, జనరల్ సెక్రటరీ ఉదయ్ కిరణ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాహుల్ పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు దారుణం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త : బిజెపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు దగ్గరపడ్డాయని రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ దురహంకారానికి నిదర్శనమని పిసిసి నాయకులు సత్యంశ్రీరంగం అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీపై తప్పుడు కేసులు పెట్టి సూరత్ కోర్టులో రెండు సంవత్సరాల జైలుశిక్ష పడేలా చేసి, ఆ జైలు శిక్ష కూడా కావాలనే కక్షపూరితంగా కోర్టు ఇచ్చిన తీర్పులోనే హైకోర్టుకు వెళ్ళడానికి నెల రోజులు గడువు ఇవ్వగా, మరోవైపు లోక్‌సభ స్పీకర్ ఆ నెల రోజులు ఆగకుండా రాజ్యాంగ స్ఫూర్తిని మొత్తంగా పరిగణలోకి తీసుకోకుండా పార్లమెంట్ నుంచి బహిష్కరణ చేయడం భారత రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు ఒక సభ్యుడిని చట్టసభల నుంచి భహిష్కరించడం విచక్షణ అదికారమైనప్పటికీ, ఆ విచక్షణ అధికారం భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలన్నారు.

దూలపల్లి రహదారిని విస్తరించాలి

కొంపల్లి,మార్చి 25 ప్రభాతవార్త: నిత్యం రద్దీగా ఉండే కొంపల్లి నుంచి దూలపల్లికి వెళ్ళే రహదారి చిన్నగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి మధ్యలో డివైడర్, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు, స్థానికులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం ఈ రహదారిపై కారు, డిసీఎం వాహనాన్ని ఢీకొట్టడంతో కారులో ఉన్న వ్యక్తికి స్వల్పగాయాలు కాగా కారు ముందుభాగం ధ్వంసమైంది. దీంతో రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కొంపల్లి నుంచి దూలపల్లికి వెళ్ళే రహదారిని విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలి

ర్యాలీని నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, మార్చి 25 ప్రభాతవార్త: ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో ఇంకుడు గుంతల ఆవశ్యకతపై శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షపు నీటిని నిలువ చేసే విధంగా ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ర్యాలీలో జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు శివాజీ, పద్మావతి, శివగౌడ్, తిరుపతి, విజయ్‌రాజుగౌడ్, జహంగీర్, కాలనీ సభ్యులు గణేష్, రమణ, దయాకర్‌రెడ్డి, శాంతినికేతన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకలను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్ ఆనంద్ తదితరులు

హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త: రాబోయే ఈస్టర్ పండుగ వేడుకల్లో లక్షలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని బిషప్ ఆనంద్, బ్రదర్ పీటర్‌లు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం దైవసేవకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో బిషప్ సంజయ్ ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈస్టర్ అంటే పునరుద్దానపు శక్తికి పొంది నూతన జీవితాన్ని మొదలు పెట్టడం అని తెలిపారు. ఈస్టర్ పండగను పురస్కరించుకుని ఏప్రిల్ 8న పఠాన్‌చెర్వు నుంచి లింగపల్లి వరకు సాగే ఈస్టర్ ర్యాలీలో లక్షలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాస్టర్ డేవిడ్, పాస్టర్ జాన్‌పాల్, బ్రదర్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా : శ్రీగణేష్

కంటోన్మెంట్ రైల్వే క్వార్టర్స్‌లో సమావేశమైన బిఆర్ఎస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎస్.జి.ఎఫ్. సంస్థ పౌండర్, బిఆర్ఎస్ ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్ వర్కర్స్ క్వార్టర్స్ లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యలు, డబుల్‌బెడ్‌రూమ్, రేషన్ కార్డులు, కులధృవీకరణ పత్రాల జారీ వంటి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాణి, వసంత, శోభ, రూప, పెంటమ్మ, రాజశ్రీ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

పార్టీ నాయకులతో సమావేశమైన కాలేరు

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: అంబర్‌పేట లోని పివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి గోల్నాక క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించారు. అంబర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సన్నాహక సమావేశం నిర్వహించి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థముదిరాజ్ పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలివెళ్లిన బిజెపి నేతలు

కంటోన్మెంట్, మార్చి 25 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ శనివారం ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన నిరుద్యోగ మహా ధర్నాకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి వందలాది మంది బిజెపి నాయకులు తరలివెళ్ళారు. మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్, బిజెపి రాష్ట్ర నాయకుడు జె.రామ క్రిష్ణల ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్దఎత్తున తరలివెళ్ళారు.

సంక్షేమాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎల్.రమణ

బండ్లగూడ జాగీర్‌లో జరిగిన గండిపేట్ బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ

నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ కృషి ఫలితంగా సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఎల్.రమణ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని జిఆర్‌కే ఫంక్షన్‌హాల్లో "గండిపేట మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం" మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ మహేందర్‌గౌడ్, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి రమణ మాట్లాడుతూ తెలంగాణలో 70.లక్షల మంది సభ్యత్వమున్న అతిపెద్ద పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రకాశ్‌గౌడ్ వేలా కోట్ల నిధులు ఖర్చు చేసి రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి పైప్‌లైన్ వంటి అభివృద్ధి పనులు చేయించారన్నారు. పిలిస్తే పలికే నాయకుడిగా పేరు తెచ్చుకొని, ఏ సమస్య వచ్చినా వేగంగా స్పందించి, పరిష్కరిస్తుండడం వల్లనే ఇక్కడి ప్రజలు ప్రకాశ్‌గౌడ్‌ను హాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని, వచ్చే ఎన్నికల్లో నాలుగోసారి కూడా ఆయన గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచుతూ నిరుపేదలపై ధరాఘాతాన్ని మోపుతుందన్నారు. కార్పొరేట్లకు అండగా నిలుస్తూ, దేశ సంపదను దోచి పెడతుందని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కూర్చొని, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులపై మాట్లాడుకొని, చేసిన అభివృద్ధిని గడప గడపకు తీసుకెళ్లాలని సీఎం కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకే వెయ్యి కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్, మాజీ ఎంపిపి టి.మల్లేష్ ముదిరాజ్, గండిపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సిహ్మ, రాందాస్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, గౌసియా ఖాజా, శ్రీలతగౌడ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ యా దవ్, నాయకులు నాగరాజు, పొన్న రమేష్, పాండు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ: మంత్రి శ్రీనివాస్‌యాదవ్

బేగంపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, మార్చి 25 ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పశుసంవర్ధక శాఖమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం బేగంపేటలో కార్పొరేటర్ మహేశ్వరీ అధ్యక్షతన నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ దాసోజు శ్రవణ్‌తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇచ్చి పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకునేందుకు త్వరలో 3లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించన్నుట్లు తెలిపారు. గతంలో 500 రూపాయలు ఉన్న పెన్షన్‌ను 2016 రూపాయలకు పెంచి, లబ్దిదారుల ఖాతాల్లోనే నేరుగా జమచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దళితబంధు పథకం ద్వారా ఒక్కో లబ్దిదారుడికి 10లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్లు ఉప్పల తరుణి, నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నరేందర్, శ్రీహరి, శేఖర్, అక్బర్ పాల్గొన్నారు.

మంచి నీటిని చాలా పొదుపుగా వాడుకోవాలి

ర్యాలీలో పాల్గొన్న వాటర్ వర్క్స్ అధికారులు

చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త : ప్రపంచ మంచి నీటి దినోత్సవాలు సందర్భంగా శనివారం ఫత్తర్‌గట్టి జల మండలి,మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మంచి నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిఎం మహ్మద్ అబ్దుల్ హకీం మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రతీ ఒక్కరూ మంచి నీరు వృధా కాకుండ పొదుపుగా వాడు కోవాలని కోరారు.కాగా ర్యాలీ మూసాబైలి చౌరస్తా నుంచి ప్రారంభమై ప్రభుత్వ సిటీ కళాశాలకు చేరుకుంది.సిటీ కళాశాల ఆవరణలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్,వాటర్ వర్క్స్ మేనేజర్లు శశిధర్‌రెడ్డి,భాను ప్రకాష్‌రెడ్డి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి కె.సుభాష్ చంద్ర, ఆర్.యశ్వంత్,ఎ.శివకుమార్,ఉపాధ్యాయులు డాక్టర్ విజయ భాస్కర్,శశిదర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

జూపార్కు కొత్త క్యూరేటర్‌గా ప్రశాంత్ బాజీరావు పాటిల్

చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు కొత్త క్యూరేటర్‌గా ప్రశాంత్ బాజీరావు పాటిల్ నియమితులయ్యారు.ఏటూరు నాగారం ఫారెస్ట్ డివిజన్ (వైల్డ్‌లైఫ్) డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిగా ఉన్న ఐఎఫ్ఎస్ (2019) ప్రశాంత్ బాజీరావు పాటిల్ జూపార్కు క్యూరేటర్‌గా బదిలీపై వచ్చారు.కాగా ఇంత వరకు జూపార్కు క్యూరేటర్‌గా విధులు నిర్వహించిన ఎస్.రాజశేఖర్ సైఫాబాద్‌లోని అరణ్య భవనంకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా జూపార్కు కొత్త క్యూరేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ బాజీరావు పాటిల్ మాట్లాడుతూ జూపార్కు అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.జూపార్కు అధికారులు, ఉద్యోగులు కొత్త క్యూరేటర్ ప్రశాంత్ బాజీరావు పాటిల్‌ను కలిసి అభినందించారు.

రాహుల్‌గాంధీ లోకసభ సభ్యత్వం రద్దు రాజకీయ ఫాసిజమే

సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: ఎఐసిసి నేత రాహుల్‌గాంధీని లోక్‌సభ సెక్రటరీ జనరల్ అనర్హత వేటు వేస్తూ ఆదేశాలు జారీ చేయడం పట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు తీవ్రంగా ఖండించారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్య త్వంపై ప్రధాని మోదీ మాఫీయ సర్కార్ వేసిన వేటు ప్రజాస్వామ్యానికి గోడ్డలిపెట్టులాం టిదని, ఇది రాజక

నిరుద్యోగ బృతి జాడలేదు

గుడిమల్కాపూర్ నుంచి మహాధర్నాకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

మెహిదీపట్నం, మార్చి 25, ప్రభాతవార్త : నీళ్ళు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో నేడు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ బృతి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి వరకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మానౌకరీలు మాగ్గావాలి అంటూ ఇందిరాపార్కు వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరుద్యోగ మహాధర్నాకు గుడిమల్కాపూర్ డివిజన్ నాయకులు దేవర వంశీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేశారన్నారు. తరలివెల్లిన వారిలో నామ యాదగిరి నేత, రాధాకృష్ణ యాదవ్, రాచకొండ శ్రీకాంత్‌సాగర్, సందేశ్ యాదవ్, సుధాకర్ యాదవ్, ముఖేష్ సాగర్, అశ్విన్ మోదీ, వెంకటేష్ సాగర్, దేవా యాదవ్, రక్షిత్ సాగర్, సాయి, చందు, వెంకటస్వామి, బాలస్వామి, జైపాల్, సాయి కార్యకర్తలు ఉన్నారు.

పోటాపోటీగా సాగిన మణికొండ తైబజార్ వేలంపాట

రూ.20లక్షల50.వేలకు దక్కించుకున్న జహంగీర్

మణికొండ మున్సిపాలిటీలో తైబజార్ వేలంపాట సమావేశంలో పాల్గొన్న నాయకులు, అధికారులు, వ్యాపారులు

నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త : గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపల్ తైబజార్ వేలంపాట శనివారం పోటాపోటీగా సాగింది. మణికొండలోని అన్ని మార్కెట్ల లో తైబజార్ రుసుం వసూలు చేసుకునేందుకు అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటకు 34మంది వ్యాపా రులు పోటీపడగా మహ్మద్ జహంగీర్ రూ.20లక్షల 50.వేలకు దక్కించుకున్నాడు. దీంతో మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్ మాట్లాడుతూ 01.ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జహంగీర్ తైబజార్ రుసుం వసూలు చేసుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగానే కూరగాయల వ్యాపారుల నుంచి రుసుం వసూలు చేయాలని, ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తే ఈ అగ్రిమెంట్‌ను రద్దు చేసుకునే అధికారం కూడా మున్సిపాలిటీకి ఉంటుందని స్పష్టం చేశారు.

రామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు

వెంగళరావునగర్ శ్రీరామాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు చేస్తున్న ఆలయ సిబ్బంది

యూసుఫ్ గూడ, మార్చి 25, ప్రభాతవార్త : వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీరామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు శనివారం జరిగింది. దాదాపు 5నెలల కాలానికి సంబందించి జరిగిన ఆలయ హుండీ లెక్కింపులో రూ.1,70,015 ఆదాయం వచ్చినట్లు దేవదాయ ధర్మదాయ శాఖ ట్రస్ట్ చైర్మన్ నాలాం సుజాత తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జి.చంద్రశేఖర్, డి.మధుకర్, కార్యనిర్వాహణ అధికారి గోవాడ సత్యనారాయణ, ఎక్స్ అఫిషియల్ మెంబర్ దిలీప్ కుమార్ దీక్షితులు, అర్చకులు వెంకటరత్నం, అమ్మప్రసాద్ తో పాటు భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'నిరుద్యోగ మహాధర్నా'కు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

బండి సంజయ్‌ను సత్కరిస్తున్న బిజెవైఎం పూర్వ అధ్యక్షుడు వినయ్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: 'నిరుద్యోగ మహాధర్నా' ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేందుకు బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ నేతృత్వంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. శనివారం గాంధీనగర్ నుంచి ర్యాలీగా ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొనేందుకు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. బిజెపి నేతలు ఆకుల సురేందర్, నవీన్‌కుమార్, నర్సింహా, సాయికుమార్, యువమోర్చనేతలు బుర్రా రాజ్‌కుమార్, వడ్డేపల్లి ఆనంద్‌రావు, శక్తి సింగ్, అరుణ్‌కుమార్, లడ్డు, అభిషేక్, దీపక్, సంపత్ యాదవ్, భాను తదితరులు పాల్గొన్నారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగ భవష్యత్తు పేపర్ లీకేజీతో వారి జీవితాలను చిధ్రం చేశారన్నారు.

రాహుల్‌గాంధీపై వేటు వేయడమంటే..

ప్రజాస్వామ్యం ప్రశ్నించే గొంతు నొక్కడమే

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై వేటు వేయడమంటే, ప్రజాస్వామ్యం ప్రశ్నించే గొంతు నొక్కడమేనని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ అభిప్రాయపడ్డారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని టిఎంపిఎస్ కేంద్ర కార్యాలయంలో మీడియా ఇంచార్జ్ మాదిరి నర్సింగరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంజం సాంబయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెరుగు వెంకన్న, నాయకులు రమేశ్, శ్రీను, శివ, యాదగిరి, రాజేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ లోక సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దమనకాండకు, నియతంతృత్వానికి పరాకాష్ట అని అన్నారు. దేశ ప్రజాస్వామ్యచరిత్రలో ఇది మరిచిపోలేని చీకటిరోజని, ప్రతిపక్ష నేతలపై మోదీ ప్రభుత్వం ప్రతీకారచర్యలకు పాల్పడుతోందని, మోదీ పాలన బ్రిటీష్ పాలనను తలపిస్తోందని అన్నారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీని చూసి బయపడుతోందని, ప్రజల్లో రాహుల్‌గాంధీ పట్ల విశ్వాసం పెరుగుతుంటే జీర్ణించుకోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలందరు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

కూకట్‌పల్లి నుండి మహాధర్నాకు కదిలిన బిజెపి శ్రేణులు

ర్యాలీ నిర్వహిస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త : మా కొలువులు మాగ్గావాలే అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు ఇంద్రపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు శనివారం కూకట్‌పల్లి నుండి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో 100 కార్లల్లో పెద్దఎత్తున బిజెపి శ్రేణులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని, మన తెలంగాణ మనకొస్తే మన ఉద్యోగాలు మనకే వస్తాయని కొన్నేండ్ల నుంచి తెలంగాణ యువత, నిరుద్యోగులు ఎదురుచూస్తు వచ్చాన్నారు. తెలంగాణ వచ్చినంక ఎనిమేందడ్లకు గానీ గ్రూప్ 1 నోటిఫికేషన్ వేయలేకపోవడం విచారకరమన్నారు. ఈ ఎనిమిదేండ్ల నుంచి లక్షల మంది సర్కారు కొలువుల నోటిఫికేషన్ల కోసం చూసి చూసి విసిగిపోతున్నారని బిజెపి చేసిన పోరాటానికి ఫలితంగా ఇన్నేండ్లకు గ్రూప్ 1 నోటిఫికేషన వేసినా అది కూడా పేపర్ లీక్ చేసి, ప్రశ్న పత్రాలు అమ్ముకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రావు, అద్వానీ సూర్యారావు, శ్రీకర్‌రావు, రవికుమార్‌గౌడ్, నాగరాజు, వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న డా. జి.సతీష్ రెడ్డి,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ప్రిన్సిపల్ శ్రీరాం వెంకటేష్

తార్నాక, మార్చి 25 ప్రభాతవార్త: కృత్రిమ మేధ, మిషన్ లాంగ్వేజీల సద్వినియోగంతో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు దేశీయ విమానాల తయారీపై దృష్టి సారించాలని కేంద్రమంత్రిత్వ శాఖ సలహాదారు డా. జి.సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఐఎస్ఎస్ఈ, డీఆర్‌డీవో, ఇస్రో, ఒ.యూ ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో స్వీయ సమృద్ధి విధానంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా సలహాదారు డా. సతీష్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు, డిఫెన్స్‌పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్‌లు విధ్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ మాట్లాడుతూ మొట్టమొదటి సారి నిర్వహించిన ఈ సదస్సుద్వార టాప్ సెంటిస్టులను ఒకే వేదికపైకి తీసుకురావడం వారి అనుభవాలు విధ్యార్థులతో పంచుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. విధ్యార్థులకు ఈ సదస్సుద్వార ఎంతో నాలెడ్జ్‌పెరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో డిఆర్‌డీవో మిసైల్స్ నమూనా, సాటిలైట్ నమూనాలను పెట్టెందుకు వాటిని కళాశాలకు ఇవ్వాలని డా.సతీష్‌ను కోరడంతో ఆయన సానుకులంగా స్పందించారని ప్రొ.శ్రీరాం వెంకటేష్ పేర్కొన్నారు. డీర్‌డీవో చైర్మన్ డా. సమీర్ వి.కామత్, ఐఐఎస్ చాన్స్‌లర్ సురేష్, ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవోపేతంగా ఉజ్వల 'ఉగాది నంది' అవార్డుల ప్రదానం

రవీంద్రభారతి, మార్చి 25 ప్రభాతవార్త : తెలుగుజాతి నూతన సంవత్సర ఆరంభానికి నాంది పలుకే ఆది ఉగాది అన్న సరస్వతీ ఉపాసకులు, ప్రఖ్యాత సంఖ్యా శాస్త్రజ్ఞుడు దైవజ్ఞశర్మ ఉగాది పర్వదినం తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలు, సంబంధ బాంధవ్యాలకు, ప్రేమానుబంధాలు, దైవారాధనలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇలాంటి దివ్యమైన రోజున జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా ఎన్నో విశిష్ట, విలక్షణా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ వివిధరంగాల్లో గణనీయమైన సేవలందిస్తున్న ప్రముఖులను గుర్తించి, ప్రోత్సహిస్తున్న ఉజ్వల స్వచ్ఛంద సేవాసంస్థ సామాజికరంగాల్లో సేవలందిస్తున్న వారిని ఉగాది నంది పురస్కారాలతో సత్కరించడం హర్షదాయకమని నిర్వాహకుడు సత్యనారాయణ యాదవ్‌ను ఎంతగానో అభినందించారు. ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ ఉజ్వల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతి సమావేశ మందిరంలో శ్రీశోభకృత్‌నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధరంగాల్లో విశిష్టసేవలందిస్తున్న పలువురు నిష్ణాతులకు ఉగాది నంది అవార్డుల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దైవజ్ఞశర్మ గౌరవ అతిథులు కేరళ జ్యోతిష్య నిపుణుడు శివనరసింహన్‌స్వామి, యదుగిరి రాజేందర్, కె.వి.ఆర్.శాస్త్రి, సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ (సతీష్), సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులతో కలిసి పలురంగాల్లో అందిస్తున్న అద్భుత సేవలకుగాను ప్రముఖులు 18మందిని ఘనంగా సత్కరించారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన

చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అనర్హత వేటు వేయడాన్ని నిరసన వ్యక్తం చేస్తూ ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్లవెల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జగన్, కెఆర్‌కె.ప్రసాద్, ఆర్.సురేశ్‌కుమార్, పి.సూర్యప్రకాశ్ మూదిరాజ్, ఎ.విజయరావు, రామానందరెడ్డి, ఇ.రవీందర్‌గౌడ్, ఎం.రాజు, రాజు, కాంగ్రెస్ పార్టీతో పాటు ఐఎన్‌టియుసి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నోటీసులు అందుకున్న ప్రజలు ఫీజును చెల్లించాలి

లబ్ధిదారుడికి దృవీకరణ పత్రం అందిస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్

అల్వాల్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్న ఇంటి యజమానులకు జీవో నెంబరు 59 ద్వారా క్రమబద్ధీకరణకు సంబంధించిన దృవీకరణ పత్రాలను అల్వాల్ ఇన్‌చార్జ్ తహసీల్దార్ నిర్మల శనివారం అందించడం జరిగింది. జీవో నెంబరు 59 ద్వారా ఏక మొత్తంలో ప్రభుత్వం నిర్ణయించిన సొమ్మును చెల్లించిన వారికి దృవీకరణ పత్రాలు అందిస్తున్నామని తహసీల్దార్ వివరించారు. డిమాండ్ నోటీసులు అందుకు న్న ప్రజలు ఫీజును చెల్లించాలని కోరారు. దశల వారీగా లబ్ధిదారులకు పత్రాలు అందిస్తామని స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయంతం చేయాలి : లాస్య నందిత

కంటోన్మెంట్ ముఖ్య నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే దివంగత సాయన్న కూతుర్లు లాస్య, నివేదిత తదితరులు

కంటోన్మెంట్, మార్చి 25 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు వార్డుల వారిగా నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే దివంగత సాయన్న కూతుర్లు నివేదిత, లాస్య నందితలు సూచించారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, ప్రభాకర్, లోకనాథంలతో సమావేశమైయ్యారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను విజయంతం చేయాలన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి బుద్ధిచెప్పాలి : శ్రీనివాస్

అడ్డగుట్ట, మార్చి 25 ప్రభాతవార్త: బిజెపి మతోన్మాద విధానాలను, నిత్యవసర సరుకుల ధరలను పెరుగుదలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలో భాగంగా శనివారం అడ్డగుట్టలో జీప్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అజయ్ బాబు,అర్.మల్లేశ్, టి.మహేందర్, గోపాల్, వీర లక్ష్మి, మధు, స్వామి, బాలయ్య, అంజమ్మ పాల్గొన్నారు.

మానసిక సమస్యలపై పరిశోధనలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: సైకాలజిస్ట్‌లు మానసిక సమస్యలపై పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని వారి నైపుణ్యాన్ని ప్రస్తుత సమాజానికి అనుగుణంగా పెంపోందించుకోవాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. ఇందుకుగాను సైకాలజికల్ రీసర్చ్ సెంటర్‌ను నెలకోల్పాల్సిన అవశ్యకత ఉందన్నారు. దీని ద్వారా పరిశోధనలకు అవకాశం ఉందన్నారు. శనివారం సత్యనారాయణరెడ్డి భవన్ జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైకాలజిస్టులకు ప్రస్తుతం అన్ని రంగాలలో అవకాశాలు ఉన్నాయని, సమాజ మార్పుకు దోహదపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు షర్మిలా కున్న, శ్రీపూజ, శివరామప్రసాద్ పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

కంటోన్మెంట్, మార్చి 25 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మంచినీటి సమస్య తలత్తకుండా జల మండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ సూచించారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు జలమండలి విభాగం సూపరిండెంట్ శషాంక్‌లతో సమావేశమై నీటి సమస్యలపై చర్చించారు. వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఘనంగా నృత్యకళారూపాల ప్రదర్శన

ఆంధ్రనాట్య నృత్యరూపకంలో ఒక దృశ్యం

నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త : ఆంధ్రనాట్యం, పేరిణి శివతాండవం పునః సృష్టికర్త సుప్రసిద్ధ నాట్యాచార్యుడు పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ శతజయంతి వేడుకలను ప్రాచీన నృత్యసంప్రదాయాలకు నిలయం, వివిధ కళారూపాలను పునరుద్ధరించడానికి పద్మామోహన్ దెందులూరి స్థాపించిన స్వరనర్తన అకాడమీ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో పలు నృత్య కళారూపాల ప్రదర్శనలతో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నాట్యాచార్యుడు కళాకృష్ణ మార్గదర్శక, నృత్యదర్శకత్వంలో స్వరనర్తన నిర్వహించిన ఆంధ్రనాట్య నృత్యపోటీల్లో బహుమతి పొందిన యువ ఆంధ్రనాట్య నృత్యకారుల బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రేక్షకులు ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం పద్మామోహన్, ఆమె బృందంచే ప్రదర్శింపబడిన నృత్యపరంపర కనువిందు చేసింది. ఆంధ్రనాట్యం కచేరి ఆగమ, ఆస్థాన, ప్రబంధ నర్తన సంప్రదాయాల నృత్యరూపకాలతో కుంభహారతితో ఆంధ్రనాట్య ఆవాహనతో ప్రారంభమై మొదట వినాకకౌత్వం, ఆధ్యాత్మ రామాయణం, శివకైవరం, పోతనపద్యం, తరంగం, తిల్లానా, నవజనార్ధన పారిజాతం తదితర ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ ప్రదర్శనలకు వాద్యసహకారాన్ని నట్టువాంగంపై గురు కళాకృష్ణ, గాత్రం రమా జగన్నాథ్, మృదంగం జనార్ధన్, వేణువు దత్తాత్రేయ, వయోలిన్ సుబ్బలక్ష్మి, పెర్కషన్‌పై వీరస్వామిలు అద్భుతంగా అందించి ప్రదర్శనలను మరింత రక్తికట్టించారు. నృత్యరూపకంలో యువకళాకారుల బృందంలో పేరిణి శ్రీనివాస్‌రావు, సాత్విక పెన్నల శిష్యులు గుండ సాయి మనస్విని, కొత్తకాపు హర్షిణిరెడ్డి, తన్మయి దండా, శ్రీలప్రపూర్ణ, అడ్డూరి వల్లిక తదితరులున్నారు.

నిరుద్యోగ మహాధర్నాకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త : రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్కు వద్ద శనివారం తలపెట్టిన నిరుద్యోగ మహాధర్నాకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసి నష్ట పోయిన విద్యార్థు లకు ప్రభుత్వం వెంటనే లక్ష రూపాయాలు చెలి ంచాలని డిమాండ్ చేశారు.టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,బిజెపి నాయకులు టి.సుధాకర్‌రెడ్డి,బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌నెడ్డి, శరణమ్మ,సంతుగౌడ్,నర్సింహ్మ ,పాండుయాదవ్,శ్రీకాంత్ రెడ్డి, మురళీ ధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరమణ గుప్తా,కె.బాబు,శ్రీనివాస్‌రెడ్డి, మధుసూధన్, రమేష్, రాజ్‌కుమార్, గోపాల్ నాయక్,కుర్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS

FINANCE

★ Finance company dwara home business personal pensen property sabhe loan pay 1% interest 40 % subsidy contact no = 7404514484

(Ro.No.707)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఇఎన్ నెం.10/SE(SRDP/P-WZ)GHMC/2022-23, తేదీ: 24.03.2023, పని పేరు: GHMC, సర్కిల్-21, చంద్రానగర్‌లో దీప్తశ్రీ నగర్ కల్వర్టు వైపున్న పాడేగింపు, పటేల్‌చెరువు నర్సిఫన్ నాలా RHS పై గల దీప్తశ్రీ నగర్ పార్కు ప్రహరీ గోడ నిర్మాణం, హాఫ్‌టిప్‌పేవ్ చెరువు నర్సిఫన్ నాలా వద్ద హామదుర్ ఇన్ఫార్మేషన్ BR యొక్క పైపక భాగంలో వరద నీటి రక్షణ గోడ నిర్మాణం మరియు ఇతర చిన్న చిన్న పనులు, అంచనా విలువ: రూ.68.00 లక్షలు, టిండర్ స్వీకరణకు ప్రారంభతేదీ & సమయము: ప్రారంభ తేదీ: 25.03.2023న మ.2.00 గం.లు, టిండర్ స్వీకరణకు చివరి తేదీ & సమయము: 01.04.2023న మ.3.30 గం.లు. ఇంజినీరు పేరు చిరునామా మరియు సెల్ నెం: సూపరింటెండింగ్ ఇంజినీరు, (SRDP/P-WZ), GHMC, 9989930405. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangan.gov.in పై చూడవచ్చును లేదా సంబంధిత అధికారి సూపరింటెండింగ్ ఇంజనీర్ (SRDP/P-WZ), GHMC వారిని కార్యాలయ వేళలందు సంప్రదించవచ్చును.
DIPR.No.13760-PP/CL/Advt/1/2022-23, తేది: 25.03.2023 సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, (SRDP/P-WZ), GHMC

IN THE COURT OF HONORABLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
OS No. 638 OF 2023
Bayya Vasudha Rao W/o. Late B.N.Rao, Aged 72 years, Occ: House wife, R/o 102, Manohar Bhavan, 6-3-530/32, Dwarakapuri Colony, Punjagutta, VTC, Hyderabad.
...PLAINTIFF
Vs.
1. Mandal Revenue Officer, Hyderabad Mandal, Hyderabad.
It is stated that my client Mrs Bayya Vasudha Rao, has filed a civil suit seeking declaration that she is the sole legal heir of late Sri Bayya Nageswara Rao, and the Honorable Court has directed to make a publication of the same in the court of law. Therefore, it is informed to the general public that if anybody has any claim or objections for the above declaration of legal heir, they may appear in the above suit which is listed on 29.03.2023. Hence, this public notice.
Dt. 27-03-2023
Hyderabad.
P.RAMA SHARANA SHARMA
COUNSEL FOR THE PLAINTIFF

THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O. A. No. 27 OF 2023
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rule,1993
Bank of India, Malkajgiri Branch ...Applicant
And
M/s .Sri Savitru Marketing & others ...Defendants
To
1. M/s .Sri Savitru Marketing (Prop: Smt.L. Uma Devi) Shop No.23, F.No. 3/FF, Vasudha Residency, Opp. Foot Ball Ground, Trimulgherry, Secunderabad-500015.
2. Mrs. Lingala Uma Devi W/o Mr. Lingala Rama Mohan, R/o. Flat No. 305, Vasudha Residency, Opp. Foot Ball Ground, Trimulgherry, Secunderabad-500015.
3. Mr. Lingala Rama Mohan S/o. Sri Lingala Raja Gopal Chetty R/o. Flat No. 305, Vasudha Residency, Opp. Foot Ball Ground , Trimulgherry, Secunderabad-500015. ..... DEFENDANTS
Whereas,O.A. No.27/2023 will be listed before the Registrar DRT-II on 28.04.2023.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Applicant under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.27,07,099.56 Paise
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i)To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii)To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv)You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and

తెలంగాణ అభివృద్ధిని దేశమంతటా చాటాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 25 ప్రభాతవార్త : భారతదేశంలోనే అగ్ర బాగాన అభివృద్ధిచెందిన తెలంగాణరాష్ట్రం గురించి దేశం నలు మూలల చాటాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురిడివిజన్ ప్రభాత్ నగర్‌కాలనీ సంక్షేమ సంఘం భవనంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కో సం అనేక ప్రజా పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రూ 3 వేల కోట్లతో జరుగుతున్న ఎల్బీనగర్ అభివృద్ధి గత మూడు సంవత్సరాల లోనే రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి అన్నారు. పండ్ల మార్కెట్ కాలుష్యం నుంచి తొలగించి ప్రజల ఆరోగ్య పరిరక్ష ణను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ హంగులతో రూ 1200 కోట్ల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. రూ 150 కోట్లతో మంచినీరు 150 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థ రు 113 కోట్లతో నాలాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి వరద తాకిడి నుంచి విముక్తి కలిగిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎల్బీనగర్‌లో పార్కులను అభివృద్ధి చేశామని, కులమత అంతరాలను తొలగిస్తూ స్మశాన వాటిక నిర్మించామన్నారు. రోల్ మోడల్‌గా తయారవుతున్న ఎల్బీనగర్‌ను చూసి సిఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ అనేకసార్లు ప్రసంశించారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఎల్బీనగర్ లో బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు పటిష్టంగా పని చేయా లని కోరారు. రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్ గుప్తా, ఎల్‌వి రమణ మాట్లాడుతూ కులమతాలమధ్య చిచ్చు పెడు తున్న కేంద్ర విధానాలను ఎండగట్టారు కేసీఆర్ నాయకత్వం లోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. యువత ఉద్యో గాల కోసం ఎల్బీనగర్‌లో జాబ్ మేళా ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, రాపోలు సుధాకర్, శరత్ చంద్ర, నాగలక్ష్మి, ఎస్.యాదగిరిముదిరాజ్, జయశ్రీ, ఎస్‌కే జాఫర్, విశ్వప్రేమ్, కృష్ణమూర్తిగౌడ్, కట్టాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

హాథ్‌సే హాథ్‌జోడో యాత్రలో కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి పెద్దఅంబర్‌పేటమున్సిపాలిటీ తట్టిఅన్నారం గ్రామంలో హాథ్‌సే హాథ్‌జోడో యాత్రను కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తట్టిఅన్నారం చౌర స్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తట్టిఅన్నారంతో పాటు ఆర్.కె.నగర్‌లో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజలకు వివరించారు. చదువుకోవడానికి పాఠశాల లేదని, తాగునీరు పక్షం రోజులకు ఒకసారి వస్తోందని, డ్రైనేజీ సమస్య ఉందని, రవాణా సౌక ర్యం లేదని, దవాఖాన ఉన్నా సదుపాయాలు లేవన్నారు. మర్పల్లి సమీపంలో మూసీ వంతెనపై బ్రిడ్జినిర్మాణం చేస్తామ ని ఏళ్లు గడుస్తున్నా సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. ఇంటి జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వహామీ ఏమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆస్తులు పెంచు కోవడానికే ఆలోచిస్తున్నారని విమర్శించారు. ఓవైపు ప్రాజెక్టు లలో అవినీతి, మరోవైపు లిక్కర్ స్కాం ఇలా వేల కోట్లు దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్రో ఉత్పత్తుల ధరలను, నిత్యావసర వస్తువుల ధరల ను తగ్గిస్తామన్నారు. ఆదాని, అంబానీలతో బీజేపీ ప్రభుత్వ దోస్తీని బయటపెట్టినందుకు ఏకంగా రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, గుండ్ల వెంకటిరెడ్డి, కళ్లెం శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

దివ్యాంగుల బస్‌పాస్ మేళాకు విశేష స్పందన

బస్‌పాస్ మేళాను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ

హైదరాబాద్,మార్చి 25 ప్రభాతవార్త: సైదాబాద్‌డివిజన్ కార్పొ రేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'దివ్యాంగుల బస్‌పాస్ మేళా'కు విశేష స్పందన లభించి ంది. దివ్యాంగులకు చెందిన సదరం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో కూడిన దరఖాస్తులను ఆర్టీసి అధి కారులు స్వీకరించారు. అన్ని వివరాలు పరిశీలించిన తర్వాత త్వరలోనే వారికి జిహెచ్ఎంసి, డిస్ట్రిక్ట్ బస్‌పాస్‌లను కొత్త కాపు రవీందర్‌రెడ్డి సహకారంతో ఉచితంగా అందజేయను న్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దివ్యాం గుల సంక్షేమానికి తన పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బస్ పాసెస్ ఇంఛార్జి రాంచందర్, సిటిబస్‌పాస్ ఇంఛార్జి ఉదయ్ కుమార్‌తో పాటు కె.ఎస్‌నాథ్, రజనికాంత్, యుసిడి నర్సింహా, స్థానికులు శ్రీకాంత్‌రెడ్డి, కడారి రాంకుమార్, గోపి, బాబు, వనజ, అనిత, లావణ్య, సోని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం : హరిగౌడ్

ధర్నాలో పాల్గొన్న లింగాల హరిగౌడ్

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త : మా నౌకరీలు మాకు కావాలనే నినాదంతో బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో శనివారం నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాలో బిజెపి ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఉద్యోగ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించలేని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజిలకు బాధ్యత వహిస్తూ మంత్రి కెటిఆర్, టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, సెక్రటరీలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త : పొడిగంజాయి విక్రయి స్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపి న వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన రాకేష్‌కుమార్ ఒజా 42 అనే వ్యక్తి బోడుప్పల్ బస్టాండ్‌వద్ద గుర్తు తెలియని వ్యక్తుల నుంచి గంజాయిని కిలో రూ.పదివేలకు కొనుగోలు చేసి కళాశాల విద్యార్థులే లక్ష్యంగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఉప్పల్ విక్టరీ బార్ వద్ద పోలీసులు అనుమానస్పదంగా తిరుతుండగా రాకేష్‌కుమార్‌ను పట్టుకుని ప్రశ్నించగా గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 1.2కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. గత కొద్ది రోజులుగా నాచారం, మల్లాపూర్, ఉప్పల్, బోడుప్పల్ తదితర ప్రాంతాల్లో విక్రయాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్‌గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడం హేయమైన చర్య

బ్రెయిలీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుచేయడం హేయమైన చర్యఅని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమి రెల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ శిక్షను నెలరోజులు గడువు ఇచ్చినప్పటికి లోక్ సభ సెక్రటేరియట్ శిక్షను మాత్రం 24 గంటలలోపే అనర్హులుగా ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి వైస్ ఛైర్మన్ చాకి రవి కుమార్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్, షకీల్ అహ్మద్, రామకృష్ణ, కృపాకర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, రమేష్, సంఘమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు : ఎడిఇ పాండ్యనాయక్

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగ దారులకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన సేవలు అందిస్తున్నామని చంచల్‌గూడ విద్యుత్ శాఖ ఎడిఇ పాండ్య నాయక్ పేర్కొన్నారు. చంచల్‌గూడ విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డబిర్‌పురలో రూ.13కోట్లతో నూతనం గా 33/11కెవి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. డివిజన్ పరిధిలో నూతనంగా డబిర్‌పురలో 6, చంచల్ గూడలో 5, చాదర్‌ఘాట్‌లో 6 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ను ఏర్పాటు చేసామన్నారు. అదేవిధంగా 11 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం 100 కెవి నుండి 160 కెవి సామ ర్థ్యానికి పెంచడం జరిగిందని వివరించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపా రు. 100 విద్యుత్ సిమెంట్ స్థంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరాన్నిబట్టి 315 కెవి నుండి 500 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వినియోగిస్తామని పేర్కొన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావా లని తక్షణమే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

నేడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సర్వ సభ్య సమావేశం

సమావేశాన్ని నిర్వహిస్తున్న అధ్యక్షుడు భరత్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ పెన్షనర్స్ సర్వ సభ్య సమావేశాన్ని మార్చి 26వ తేదీ ఆదివారం ఉదయం 11గంటలకు చైతన్యపురిలోని సాయి నగర్ సీనియర్ సిటిజన్స్ సేవా సమితి వద్ద నిర్వహించను న్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.భరత్‌రెడ్డి తెలిపారు. మలక్‌పేట సలీంనగర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ప్రాథమిక సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసోసియేఎన్ ప్రెసిడెంట్ మదన్‌మోహన్, సెక్రటరీ జనరల్ వినయ్‌కుమార్, కోశాధికారి జి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహాధర్నాకు తరలిన మహేశ్వరం బిజెపి నేతలు

మహా ధర్నాకు తరలివెళ్తున్న అందెల శ్రీరాములు యాదవ్

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ నగరంలోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌లో చేపట్టిన నిరుద్యోగ మహాధర్నాకు మహేశ్వరం నియోజక వర్గం నుండి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు తరలివెళ్ళారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డిలు వేర్వేరుగా తమ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా స్థలికి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బండి సంజయ్ చేపట్టిన మహా ధర్నాకు నిరుద్యోగుల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు.

వికలాంగుడైన వ్యక్తికి వీల్‌ఛైర్ అందజేత : కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి

ఎస్ఎస్ తరుణ్‌కు వీల్‌ఛైర్‌ను అందిస్తున్న ఉపేందర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: మానవత్వంతో ఆలో చించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని మల్కాజి గిరి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం నేరెడ్‌మెట్ బృం దావన్‌కాలనీలోని అపార్ట్‌మెంటులో జరిగిన అగ్నిప్రమాదం లో వికలాంగుడైన ఎస్ఎస్ తరుణ్‌కు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు చొరవతో వీల్‌ఛైర్‌ను శనివారం అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు తమకు తోచిన సహాయం చేస్తే అది ఎల్లప్పుడు మనకు రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెన్నారెడ్డి, శివ, మహేష్, సాయిగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భావి తరాల వారికి నీటి కొరత లేకుండా చూడాలి: ఎస్జీఎస్ మూర్తి

విజేతలకు బహుమతులను అందజేస్తున్న ప్రొఫెసర్ మూర్తి

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: నీటి ప్రాముఖ్యత, సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌జిఎస్ మూర్తి పిలుపునిచ్చారు. ప్రపంచ నీటి దినోత్సవం-2023 సందర్భంగా నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా నీటి సద్వినియోగం.. ఆవశ్యకతపై విద్యా ర్థులకు నిర్వహించిన చిత్రలేఖనంతో పాటు నృత్య ప్రదర్శన, నాటిక తదితర సాంస్కృతిక పోటీల్లో విజేతలైన వారికి ఆయన బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకొని వృధాను అరికట్టాలనీ వీటిపై విస్తృత ప్రచారం జరగాలని అన్నారు. భావి తరాల వారికి నీటి కొరత లేకుండా నేటి సమాజం కృషిసల్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ జి.కనకదుర్గతో పాటు డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ సుబ్రమణ్యకుమార్, డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్టర్ గీత, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ పద్మజ, సంజయ్‌కుమార్, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి పైప్‌లతో చితకబాది ఒక వ్యక్తి దారుణ హత్య

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: మద్యానికి బానిసగా మారి మేస్త్రి పనిచేయడం లేదని ఆరోపిస్తూ భార్య, కొడుకు నీటిపైపులతో చితకబాదడంతో ఒకవ్యక్తి మృతిచెందిన సంఘ టన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా యాదగిరిపల్లికి చెందిన బూడిద సుదర్శన్ 58 మేస్త్రి పనిచేసి జీవనం సాగిస్తున్నాడు. బతుకు దెరువు కోసం వచ్చి రామంతాపూర్ వెంకటిరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య గోపమ్మ, ఇద్దరుకుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె పెళ్లి చేయడంతో భార్య కుమారులతో కలిసి ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజులుగా బూడిద సుదర్శన్ తరుచూ మద్యం సేవిస్తూ మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడని తెలిపారు. ఈనెల 14వ తేదిన ఇంటి నుంచి బయటకువెళ్లి ఇంటికిరాకుండా వెళ్లిపోయినట్లు తెలిపా రు. ఈ నెల 24వ తేదిన ఉదయం పది గంటలకు కామాక్షి పురంవద్ద కనిపించడంతో అతని చిన్నకుమారుడు శివ కుమార్ గమనించి ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనం తరం శివకుమార్, గోపమ్మ కలిసి సుదర్శన్ పనిచేయడం లేదనిఆరోపిస్తూ వాగ్వివాదం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో ఇద్దరుకలిసి నీటి పైప్‌లతో అతని వీపు, శరీరంపై కొట్టడంతో తీవ్రగాయాలకుగురై అపస్మారకస్థితికి చేరుకున్నాడని వెంటనే మాట్రిక్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై మృతుని సోదరుడు పెంటయ్య ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెడ్ కానిస్టేబుల్ నరసింహాకు ఉత్తమ అవార్డు

హైదరాబాద్, ప్రభాతవార్త: ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి.నరసింహాకు ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు దక్కింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ అవార్డులను ఇస్తుందని, తన 20సంవత్సరాలసర్వీసులో ఎక్సలెంట్‌గా మంచిపేరు సంపా దించారని అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుం దని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సిఐ ఆర్.గోవిందరెడ్డి సూచించారు. ఉత్తమ అవార్డు అందుకున్న జి.నరసింహాను సిఐ ఆర్.గోవిందరెడ్డి, డిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మైబెల్లి, ఇతర అధికారులు అభినందించారు.

ప్రజలు కోరుకున్న విధంగా ప్రతి కాలనీ అభివృద్ధి: మంత్రి

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రజలు కోరుకున్న విధంగా ప్రతికాలనీకి మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామ ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి స ష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ డివిజన్‌కు సంబంధించిన పలు కాలనీ ల్లో రూ.1.03 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్ తదిత రులతో కలిసి సాయిప్రభు కాలనీ, సిపిఎన్ఆర్ టౌన్‌షిప్, సాయిబాలాజీ టౌన్‌షిప్, సాయినగర్, గణేష్‌నగర్ తదితర కాలనీల్లో మంచి నీటి పైప్‌లైన్లు, సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పెరుగుతున్న కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామనీ ఇందులో భాగంగానే కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయిస్తున్నామని పేర్కొన్నారు. శంకుస్థాపనచేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొ

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సబితాఇంద్రారెడ్డి : చిత్రంలో మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ శేఖర్

రేటర్లు జెనిగె భారతమ్మ కొమురయ్య, యాదవ్, సూర్జగంటి అర్జున్, యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్, మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, దండు గణేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, సుమంత్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ నేతల ఆందోళన

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యం ముసుగులో దేశంలోని మోడీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఉప్పల్ రింగ్‌రోడ్‌లో శనివారం రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధులు మేకల శివారెడ్డి, కార్యదర్శి పసుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, బోరంపేట కృష్ణ, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వీ మురళీగౌడ్, తవిడబోయిన గిరిబాబు, తెల్కల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సూచించారు. దేశాన్ని దోచుకుంటున్న దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు బనాయించి పార్లమెంట్‌లో అనర్హత వేటు వేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరుణ్‌కుమార్,

ఉప్పల్ రింగ్‌రోడ్‌లో ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు పరమేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కొంపల్లి బాలరాజు, కాలేరు జైనవీన్, ఎండి.రఫీక్, నేతలు మంచాల రఘు, రామ్‌చౌదరి, షేక్ మదర్‌వలీ, ఆగంరెడ్డి, లుకాస్, ఎం.డి.షపీ, మహంకాళి రాజు, ఎం.సంతోష్‌రెడ్డి, గొరిగె మహేష్, పాలగుడు లక్ష్మణ్, నవీన్, సతీష్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, సంకు శేఖర్‌రెడ్డి, బి.సత్తిరెడ్డి, బి.సురేష్, మహేష్, గొరిగె నగేష్, డి.శ్రీశైలం, ఎం.శ్రీహిత్‌శర్మ పలువురు నేతలు పాల్గొన్నారు.

వివేక్‌నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జ్యోష్ణ తదితరులు

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: రామంతాపూర్ వివేక్ నగర్‌లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు స్వయంశక్తి తో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ప్రైవేటు సూళ్ళ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం : ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి

ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డికి పుష్పగుచ్ఛానిస్తున్న శ్రీనివాసరావు

హైదరాబాద్, మార్చి 25 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన